PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక:11 12.3.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

## డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్ డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్ & నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరెన్నో వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

DR UTTHAMA ★★★ HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

### ఎవరి చేత సర్వే చేయించినా ఓటమి దృశ్యమే కన్పించడంతో తెలుగునేతలు నీరుగారి పోతున్నారు

# అపశకునాలు, అపజయ సూచనలు

సర్వేలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఎంతో ఇష్టం. ఏ పని చెయ్యాలన్నా సర్వే అంటుంటాడాయన. రాజకీయాలలోనే కాదు, ప్రభుత్వ పథకాలపై కూడా రకరకాల సర్వేలు జరిపించడం ఆయనకు అలవాటు. కాని ఇప్పుడా సర్వేలే ఆయన కొంప ముంచుతున్నాయి.

రాష్ట్రంలో రేపు జరుగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఎట్లా వుంది అన్నదానిపై చంద్రబాబు జరిపించిన ప్రతి సర్వే ఆయనకు కలవరం మిగులుస్తున్నది. ఇంటిలిజెన్స్ ఐజి దుర్గాప్రసాద్ తన సిబ్బందిని వినియోగించి మొత్తం 294 స్థానాలపై సమగ్ర సర్వే జరిపించారు. ఎంత కష్టపడ్డప్పటికీ తెలుగుదేశం పార్టీకి 72 స్థానాలకు మించి వచ్చే అవకాశం లేదని ఆ నివేదిక స్పష్టం చేసింది. దాన్ని చూసిన చంద్రబాబుకు గంగ వెర్రులెత్తాయి. మరింత సునిశితంగా, మరింత సూక్ష్మంగా పరిశీలన జరపమని రాష్ట్ర మంతటిలోని ఇంటిలిజెన్స్ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని పాపులేషన్ స్టడీస్ శాఖాధిపతి సర్వేల స్పెషలిస్ట్ పలు మార్లు ఆయన ద్వారా చంద్రబాబు సర్వేలు జరిపించాడు. వాటిపైన ఆయనకు గురి కూడా ఎక్కువ. అందువల్ల వారిచేత జిల్లాకు ఒక అసెంబ్లీ స్థానం ఎన్నుకొని, అందులో సవివరమైన పరిశీలన జరుపుతున్నారు. అది ఇంకా పూర్తి కాలేదు. అయితే ప్రాథమిక అంచనాలు మాత్రం, తెలుగు దేశం పార్టీకి అతి కష్టం మీద నూరు స్థానాల వరకు రావచ్చునని; అయితే ఈ అవకాశం కూడా పలు నియోజక వర్గాలలో కాంగ్రెస్ కుమ్ములాటలు; వారి అభ్యర్థుల నిర్ణయంపై ఆధారపడి వుంటుందని తేల్చి చెప్పాడా అధ్యాపకుడు.

ఒక ప్రధాన దినపత్రిక, టిఆర్ఎస్‌తో పొత్తు తర్వాత రాష్ట్రంలో పార్టీల విజయావకాశాలపై ఒక సర్వే జరిపింది. వారి నివేదిక ప్రకారం గత ఎన్నికలకంటే కాంగ్రెస్ పట్ల 17శాతం మొగ్గు వుందని తేలింది. ఇది అనూహిత మార్పు. రెండు లేదా మూడు శాతం మార్పు వస్తేనే లెక్కలు తారుమారౌతున్నాయి. అటువంటిది ఒకేసారి 17శాతం ఓటర్ల మొగ్గు అనేసరికి చంద్రబాబుకు నిద్ర పట్టడం లేదు. ఆ దిన పత్రిక యాజమాన్యం కాళ్లు, గడ్డాలు పట్టుకొని బ్రతిమిలాడి; ఆ సర్వే వివరాలు ప్రచురణ కాకుండా నిలిపివేశారు.

చంద్రబాబుకు మొదటి నుంచి మహిళల మీద ఆశ వుండింది. ఎవరెట్లా మారినా - ఆడపడుచులు మాత్రం తనను అంటిపెట్టుకొనే వుంటారని భావించారాయన. అయితే తాజా సర్వేలతో ఆ ఆశ కూడా నీరు గారి పోతున్నది. తెలుగుదేశం కంచుకోటగా పరిగణింపబడే గోదావరి, కృష్ణా జిల్లాలలో కూడా చెప్పుకోదగిన శాతంలో మహిళలు తెలుగుదేశం పట్ల వైముఖ్యం ప్రదర్శిస్తున్నారని సర్వేలు నిరూపిస్తున్నాయి. కృష్ణా డెల్టాలలో ఏర్పడిన తీవ్రమైన కరువు పరిస్థితి, మిర్చి వంటి పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ఈ జిల్లాలలో ప్రభుత్వ వ్యతిరేక పవనాల ఉధృతికి కారణమని అంచనా. ఇప్పటికిప్పుడు ఆ లోపాన్ని సరిదిద్దే పరిస్థితి లేదు. కృష్ణాకు వరద వస్తే తప్ప, ఆ డెల్టాలో కరవు తీరదు. టమోటో, ఎర్రగడ్డల ధరలు రాజకీయాలను ప్రభావితం చేయకుండా ముందుగానే జాగ్రత్తపడిన చంద్రబాబు మిరపను మరిచిపోయాడు. ఇప్పుడు దానికి సంబంధించి ఏమి చేద్దామన్నా ఎన్నికల నియమాలు అడ్డు వస్తున్నాయి.

మొత్తం మీద ఏ సర్వేలా ఇంత కాలం తెలుగుదేశం ప్రభుత్వాన్ని నడిపిం

తరువాయి [illegible]

## ఉత్తరక్రియలు



శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డి గారు

మా తండ్రి గారైన

**శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డి గారు**

**Chairman, Hotel Simhapuri, Nellore**

**Prop: ESVEEAAR Distilleries, Tirupati**

తేది 8-3-2004 సోమవారం నాడు స్వర్గస్థులైనారు.

వారి పవిత్రాత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**పెద్దకర్మ**

తేది 18-03-2004 గురువారం నాడు నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం వరికుంటపాడు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

కుమారుడు - కోడలు : సన్నపరెడ్డి శ్రీధర్‌రెడ్డి - అనురాధ

కుమార్తెలు - అల్లుళ్లు : డా॥ శశికళ - డా॥ రెడ్డివారి చంద్రశేఖర్‌రెడ్డి

లావణ్య - ప్రసాద్

శ్రావణ - సారధి

మనుమలు - మనుమరాళ్లు : సిద్ధార్థ, సాయిక్రిష్ణ, శ్రేయ, త్రిష, చార్వి, ధాన్వి

## బల్లి

8వ పేజీ తరువాయి

రూపాయలు చేసే నాన్ జ్యుడిషియల్ స్టాంపులు తీసుకొని బ్యాంకుకివ్వాలి. రాపూరులో ఖాతాదారులు కొని తీసుకెళ్తున్న స్టాంపులు చెల్లవని మేనేజర్ చెబుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. సబ్ ట్రెజరీ ఆఫీసర్, సబ్ రిజిష్టార్ బ్యాంక్ మేనేజర్‌తో ఈ విధంగా చేయడం తగదని చెప్పినా ఆయన వినడం లేదు. బ్యాంక్ మేనేజర్ వైఖరి రెండు ప్రభుత్వ శాఖల పరవు బజారు కీడ్చింది. ఈ వ్యవహారంలో వున్నతాధికార్లు జోక్యం చేసుకోకుంటే ఇంకాస్త గందరగోళం చోటు చేసుకొనేట్లుంది.

## దేశం ఇంటింటా ప్రచారం

అల్లూరు నియోజకవర్గం బోగోలు మండలంలోని బిత్రసాయిపేట, గొల్లపాళెం, హరిజనవాడలలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాబోయే ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీదా మస్తాన్‌రావు, జిల్లా టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు డాక్టర్ డి.సుధాకరరావు, మండల పార్టీ అధ్యక్షులు పాశం రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అలక్ష్యంతో వరుస దొంగతనాలు

బోగోలు మెయిన్‌బజారులో పోలీసు అవుట్ పోస్టు ఎదురుగా గల కల్పనా ఎలక్ట్రానిక్స్ షాపులో సిమెంటు రేకుల పైకప్పు పగులగొట్టి దొంగలు వి.సి.డి.లు, వి.సి.ఆర్‌లు, రేడియోలు ఎత్తుకపోయారు. పోలీసు అవుట్ పోస్టు ఎదురుగా ఈ దొంగతనం జరగటం విశేషం. గత నెలలో ఇదే సెంటరులో హోటల్‌లో దొంగతనం జరిగింది. పోలీసులు నైట్ బీటులు సరిగా చెయ్యక పోవటంతో దొంగలు యధేచ్ఛగా వారి పని వారు చేసుకుపోతున్నారు. దొంగతనం జరిగిందని తెలియజేసేందుకు అవుట్ పోస్టుకు వెళితే కానిస్టేబుల్ లేడు. పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేసినా పలికే నాథుడు లేకుండా పోయాడని బాధితులు వాపోయారు. దొంగతనాలపై పోలీసుల అలక్ష్యం పట్ల వ్యాపారస్తులు ఆగ్రహిస్తున్నారు.

## ప్రజలంటే నిర్లక్ష్యమా?

బోగోలు మండల కార్యాలయ సిబ్బంది పని తీరు అధ్వాన్నంగా మారి ప్రజలను ఇబ్బంది పెడుతోంది. మండల కేంద్రంలో నివాస ముండక బయటి నుంచి వచ్చే సిబ్బంది కార్యాలయ పని వేళలను ఉదయం పది గంటలను, మధ్యాహ్నం 12గంటలుగా మార్చారు. తమ పనులు జరిపించుకొనేందుకు వచ్చే ప్రజలను సిబ్బంది చిన్నచూపు చూస్తూ వారు అడిగే ప్రశ్నలకు సరిగా సమాధానం కూడా ఇవ్వటం లేదు. ఆఫీసుకొచ్చే ప్రజలు ఎమ్మార్వో విషయమై అడిగితే ఆయన మీటింగులకు వెళ్లారనో, క్యాంపులకు వెళ్లారనో చెప్పి తప్పించుకుంటున్నారు. రేషన్ కార్డుల పంపిణీ విషయంలో కూడా నిర్దిష్ట సమయాన్ని పాటించక లబ్ధిదారులను తమ చుట్టూ ప్రదక్షిణలు చేయించుకొన్నారు.




## వెంకటగిరిలో గుట్కాల జోరు

ప్రభుత్వం నిషేధం విధించి, తినవద్దని ప్రచారం జరుపుతున్నా వెంకటగిరిలో మాత్రం గుట్కాలు, హాన్స్ వంటి హానికారక మత్తు పదార్థాలు యదేచ్ఛగా అమ్ముడు పోతున్నాయి. జనవరి 16 తేది పోలీసులు కొంతమంది గుట్కా అమ్మకందార్లను అదుపులోకి తీసుకున్నారు. కాని సినిమాహాళ్లు, చిన్న చిన్న అంగళ్లలో చాటు మాటుగా వీటి అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి.

## కోవూరు సాయికి ప్రథమ వార్షికోత్సవం

కోవూరు బైపాస్ రోడ్డులోని సాయి మందిరం నిర్మించి ఈ నెల 13తేదితో యేడాది పూర్తయిన సందర్భంగా ఆలయంలో అన్ని సౌకర్యాలతో పాటూ కొత్తగా ధ్యాన మందిరాన్ని ప్రారంభిస్తున్నారు. దీంతో పాటూ భక్తుల కోసం పర్మినెంట్ వైద్య సౌకర్యం, ఎండా కాలం చలివేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. 13తేది ఆలయంలో జరిగే ప్రత్యేక పూజలకు రమ్మంటున్నాడు ఆలయ కార్యనిర్వాహక ట్రస్టీ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి.



నెల్లూరులో సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ జి.రామచంద్రారెడ్డి కుమార్తె డాక్టర్ సింధూర, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సందీప్‌ల వివాహం ఫిబ్రవరి 29తేది కస్తూరిదేవి హైస్కూల్‌లో జరిగింది.

## అమ్మవారి పేర దురాక్రమణ

వెంకటగిరి రెవిన్యూ శాఖ అలసత్వం ఒక కబ్జాదారునికి అవకాశంగా మారింది. చెరువు కట్టవద్ద గల స్థలాలను కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒకరు, చెరువును పోలేరమ్మ పేరు చెప్పుకుని క్రమక్రమంగా ఆక్రమించాడు. రోడ్డు ప్రక్కనే వున్న ఈ స్థలంలో ఇంత జరుగుతున్నా రెవిన్యూ శాఖ మాత్రం ఏమీ పట్టనట్లు వుండిపోయింది. స్థానికులు ఈ వ్యవహారంపై స్పందించి ఆందోళన చేపట్టగా నిద్రమేల్కొన్న రెవిన్యూ శాఖ జిల్లా, మండల సర్వేయర్లు, నీటిపారుదల శాఖధికారుల ఆధ్వర్యంలో చెరువు స్థలాలను సర్వే జరిపించారు. తగు చర్యలు తీసుకోవలసివుంది.

